RNI-TELTEL/2017/72695

4 జూన్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :89

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.






## రైలు ప్రమాద బాధ్యులను
# వదిలేది లేదు..
## మోడీ హెచ్చరిక



ఒడిశా ప్రమాద ఘటన బాధ్యులపై కఠిన చర్యలు: ప్రధాని మోదీ

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామన్న ప్రధాని

ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యం అందిస్తామని వెల్లడి

ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యల్లో పాల్గొన్న వారికి మోదీ థ్యాంక్స్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఒడిశా మూడు రైళ్ళ ప్రమాద సంఘటన స్థలాన్ని ప్రధాని మోదీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ప్రమాదంలోని బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఇప్పటికే ఉన్నతస్థాయి దర్యాప్తుకు ఆదేశించామని వెల్లడించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. ఇది దురదృష్టకర సంఘటన అని, దీనిపై అన్ని కోణాల్లో విచారిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. గాయపడిన వారికి ఎలాంటి చికిత్స అవసరమైనా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, సహాయక చర్యల్లో పాల్గొన్న వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన మోదీ గాయపడిన కొంతమంది ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు.
గాయపడిన వారిని కలిసినట్లు మోదీ చెప్పారు. ట్రాక్ పునరుద్ధరణకు రైల్వే కసరత్తు చేస్తోందన్నారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలోని బహనాగా బజార్ స్టేషన్‌లో మూడు వేర్వేరు ట్రాక్‌లపై బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలు ప్రమాదానికి గురయ్యాయి.



# మేమున్నాం
## పరిమళించిన మానవత్వం

ఒడిశా రైలు ప్రమాద బాధితులకు అండ

రక్తదానానికి బారులు తీరిన స్థానికులు

సహాయ చర్యల్లో నిమగ్నమైన యువత

ప్రమాద స్థలంలో 45 మొబైల్ హెల్త్ టీమ్ లు

అందుబాటులో 200 అంబులెన్స్ లు

మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు

వివరాలు 2లో..

# రోగిని ప్రేమించలేని డాక్టర్ అసలు డాక్టరే కాదు

నాకూ క్యాన్సర్ వచ్చింది..
అయినా భయపడలేదు : చిరు షాకింగ్ స్టేట్ మెంట్

హైదరాబాద్ నానక్ రామ్ గూడలో స్టార్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి హాజరైన చిరంజీవి

అప్పట్లో తాను కూడా డాక్టర్ నే అంటూ చిరు చమత్కారం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హైదరాబాదులోని నానక్ రామ్ గూడలో స్టార్ క్యాన్సర్ సెంటర్ నెలకొల్పారు. ఈ క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. తన సూపర్ హిట్ చిత్రం శంకర్ దాదా ఎంబీబీఎస్ లోని ఓ డైలాగుతో చిరంజీవి ప్రసం గం ప్రారంభించారు. రోగిని ప్రేమిం చలేని డాక్టర్ అసలు డాక్టరే కాదు అని చిరంజీవి చెప్పగా, సభికుల నుంచి హర్షధ్వానాలు వెలు వడ్డాయి. కానీ ఇక్కడున్న డాక్టర్లందరూ రోగులను మనస్ఫూర్తిగా ప్రేమించేవాళ్లేనని, వారికి హృదయపూర్వక

వివరాలు 2లో..

## తెలంగాణ ఉద్యమంలో ఇలాంటివి చాలా చూశా..
# నోటీసులకు భయపడను
## బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్

- ఓఆర్ఆర్ టోల్ కాంట్రాక్టును తక్కువకే ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించానన్న రఘునందన్
- తానెవరినీ వ్యక్తిగతంగా దూషించలేదని వ్యాఖ్య
- తమకు కోర్టు కేసులు, నోటీసులు కొత్త కాదని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రోజుకు రూ. 2 కోట్ల ఆదా యం వచ్చే ఓఆర్ఆర్ టోల్ గేటు కాంట్రాక్టును రూ. 66 లక్షలకు ఎందుకు కట్టబె ట్టారని ప్రశ్నించినందుకు తనకు నోటీసులు జారీ చేశారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ

వివరాలు 2లో..

# నవంబర్ లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు?!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఈ నవంబర్ లో జరిగే అవకాశాలున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం తన చర్యలను వేగవంతం చేసినట్టు తెలుస్తోంది. నిన్న అధికారుల బదిలీ ప్రక్రియపై సర్క్యులర్ జారీ చేసిన ఈసీ.. ఇవాళ మాస్టర్ ట్రైనర్లకు శిక్షణకు సంబంధించిన మరో సర్క్యులర్ ను ఇచ్చింది. ఈ నెల 5వ తేదీ నుంచి 10 వ తారీఖు వరకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నది. ఓటర్ల నమోదు ప్రక్రియ నుంచి లెక్కింపు వరకు అనుసరించాల్సిన పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 2.99 కోట్ల మంది ఓటర్లున్నారు. ప్రస్తుతం ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ సంఖ్య మూడు కోట్లు దాటే అవకాశం ఉన్నదని అంచనా. రాష్ట్ర వ్యాప్తంగా 60 నుంచి 70 మందికి శిక్షణ ఇస్తారు. వీళ్లు కింది

వివరాలు 2లో..

# మోదీ రాజీనామా చేయాలి



ఒడిశా రైలు ప్రమాదం దురదృష్టకరమన్న పాల్

ఇలాంటి ప్రమాదం గత 40 ఏళ్లలో ఎక్కడా జరగలేదని వ్యాఖ్య

బాధ్యులైన అధికారులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్

వివరాలు 2లో..

## రైతు బంధు తీసుకోవడం లేదా.. నీకు సిగ్గుందా



రైతులపై కౌశిక్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో రుణ మాఫీ గురించి అడిగిన రైతు బుర్రాశ్రీని వాస్ ను ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి రైతుబంధు తీసు కోవడం లేదా.. అడగడానికి సిగ్గుం డాలంటూ అవమాన పర్చే విధంగా మా ట్లాడారు. రోజు రోజుకు అధికార పార్టీ నేతల ఆగడాలు ఎక్కువ వుతు న్నాయి. సభ ఎందుకు పెట్టామన్న

వివరాలు 2లో..

## పదేండ్లలో కేసీఆర్ సాధించింది అప్పులు, ఆత్మహత్యలు, కమీషన్లు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పదేండ్లలో సీఎం కేసీఆర్ సాధించింది అప్పులు, ఆత్మహత్యలు, కమీషన్లేనని వైఎస్ఆర్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపిం చారు. కేసీఆర్ ప్రసంగమం తా అబ ద్ధాలమయం, అరచేతిలో వైకుంఠమని విమర్శించారు. రాష్ట్రాన్ని చూసి దేశం నివ్వెరపోతుందో లేదో తెలియదు కానీ కేసీఆర్ కమీషన్లు, కబ్జాలు, దందాలు చూసి దేశమే నవ్వుకుంటుందని చెప్పారు. రెండు సార్లు ప్రజలకు ఇచ్చిన హామీలను కేసీఆర్ నిలబె ట్టుకోలేదన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం

వివరాలు 2లో..

## భార్యను కలవలేకపోయిన మనీశ్ సిసోడియా!

- అనారోగ్యంతో ఉన్న భార్య సీమాను కలిసేందుకు సిసోడియాకు హైకోర్టు అనుమతి
- ఈ రోజు ఉదయం ఇంటికి తీసుకెళ్లిన అధికారులు
- అప్పటికే ఆమె ఆరోగ్యం విషమించడంతో ఆసుపత్రిలో చేర్చిన కుటుంబ సభ్యులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు.. అనారోగ్యంతో బాధపడుతు న్న తన భార్యను చూసొచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు అనుమతినిచ్చిన విషయం తెలిసిందే.

వివరాలు 2లో..

# రోగిని ప్రేమించలేని డాక్టర్ అసలు డాక్టరే కాదు

- మొదటి పేజీ తరువాయి

ధన్యవా దాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అప్పట్లో నేను కూడా డాక్టర్ నే... ఫేక్ డాక్టర్ ని అంటూ చిరంజీవి చమత్కరించారు. ఇలాంటి కార్యక్రమానికి హాజరు కావడం ఆనందం కలిగిస్తోందని అన్నారు. ఆంకాలజీ విభాగంలో అన్ని రకాల వైద్య సేవలు అందించేలా స్టార్ క్యాన్సర్ ఆసుపత్రిని స్థాపించడం హర్షణీయం అని పేర్కొన్నారు. ఈ ఆసుపత్రి వారు అత్యంత ఆధునిక ఎక్విప్ మెంట్ ను కొనుగోలు చేశారని, అయితే, వారు ఆ యంత్ర పరికరాలు ఉపయోగించే అవసరం రాకుండా ఉండాలని, వారు ఈగలు తోలుకుంటూ ఉన్నా ఫర్వాలేదని తనదైన శైలిలో నవ్వించారు. వాళ్లకు లాభాలు రాకపోయినా ఫర్వాలేదు... ప్రజలు ఆరోగ్యంగా ఉంటే అదే చాలు అని పేర్కొన్నారు. ప్రజలెవ్వరూ క్యాన్సర్ బారినపడకూడదన్నదే తన ఉద్దేశమని, ప్రజలు క్యాన్సర్ బారిన పడకపోతే ఆసుపత్రులకు రావాల్సిన అవసరం ఉండదు కదా అని వివరించారు.

వ్యసనాలకు లోనుకాకుండా ఉంటే, ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేయించుకుంటూ ఉంటే, క్యాన్సర్ బారినపడే అవకాశాలు తక్కువ అని చిరంజీవి స్పష్టం చేశారు. ఇటీవల విజయవాడ నుంచి రేణుక అనే అమ్మాయి క్యాన్సర్ తో బాధపడుతూ వచ్చిందని, తన ఆఖరి కోరికగా చిరంజీవిని చూడాలని ఉందని చెప్పిందని వెల్లడించారు. అయితే, తాను ఆ అమ్మాయిని కలిశానని, ఇది చివరి కోరిక కాదమ్మా, ఇదే నీ మొదటి కోరిక అనుకో... నువ్వు ఇంకా జీవిస్తావు అని ఆమెలో ఆత్మవిశ్వాసం కలిగించానని, ఇప్పుడా అమ్మాయి బాగానే ఉందని చిరంజీవి తెలిపా రు. అంతేకాకుండా, పేదవాళ్లు, తన అభిమానులు, సినీ కార్మి కులకు క్యాన్సర్ ముందుగానే గుర్తించేలా ఏవైనా పరీక్షలు ఉంటే చేయాలని, అందుకోసం ఎన్ని కోట్లయినా తాను కూడా తన వంతు సహకారం అందిస్తానని చిరంజీవి వెల్లడించారు. అందు కు స్టార్ క్యాన్సర్ సెంటర్ యాజమాన్యం స్పందిస్తూ, చిరంజీవి అద్భుతమైన ఆలోచన అందించారని, తమకు తగిన సాధన సంపత్తితో కూడిన మొబైల్ వాహనాలు అందుబాటులో ఉన్నాయ ని, అవసరమైన వైద్య నిపుణులు కూడా అందుబాటులో ఉన్నార ని, జిల్లాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తామని హామీ ఇచ్చింది.

**నాకూ క్యాన్సర్ వచ్చింది.. అయినా భయపడలేదు : చిరు షాకింగ్ స్టేట్ మెంట్**

గతంలో తాను కూడా క్యాన్సర్ బారిన పడ్డానని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. మ్నుందుగా గుర్తించి చికిత్స తీసుకుని బయటపడ్డానని తెలిపారు. తాను కొలనోస్కోపి చేయించుకుని చిరంజీవి తెలిపారు. క్యాన్సర్ ను ముందుగా గుర్తిస్తే ఇది పెద్ద జబ్బు కాదన్నారు. ఈ విషయం చెప్పడానికి తాను అసలు భయపడడం లేదన్నారు. హైదరాబాద్ లోని ఓ క్యాన్సర్ సెంటర్ ప్రారంభోత్సానికి హాజరైన చిరు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ ను జయించిన వారిని చిరంజీవి సన్మానించారు. కొలనోస్కోపి అంటే పేగులకు సంబంధించిన టెస్ట్. దీనిని నోటి ద్వారా శరీరం లోపలికి పంపిస్తారు. ఈ టెస్ట్ చేసినప్పుడు లోపల రెండు పొక్కులు లాంటివి కనిపించాయని చిరు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే ఈ పొక్కులే క్యాన్సర్ గా మారుతుందని డాక్టర్లు చెప్పడంతో వాటిని తాను తీయించుకున్నానని చెప్పారు. రెగ్యులర్ టెస్టులో భాగంగా ఈ కొలనోస్కోపి టెస్ట్ చేయించుకుంటే ఈ విషయం బయటపడిందని చిరు తెలిపారు. క్యాన్సర్ విషయంలో నిర్లక్ష్యం తగదని అరంభంలోనే చికత్స తీసుకుంటే దానిని జయించవచ్చునని తెలిపారు.

# రసాభాసగా రైతు సంబురాలు

రైతు ప్రభుత్వం అని చెప్పుకొంటూ సంబరాలు నిర్వహించేందుకు జనంలోకి వెళ్లిన ప్రజాప్రతినిధులకు చేదు అనుభవం ఎదురైంది. ఆందోళనలు, నిరసనలు, నిలదీతలతో సభలను మధ్యలోనే ముగించాల్సి వచ్చింది. అకాల వర్షం కారణంగా పంటలు నష్టపోయి తామంతా పుట్టెడు దు:ఖంలో ఉంటే సంబరాలెలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. తాతల నుంచి వస్తున్న భూములను లీడర్లు కబ్జా చేశారని, అడిగితే పోలీసులతో కొట్టించారంటూ ఆక్రోశం వెళ్లగక్కారు. తమ భూమి తమకు వచ్చే వరకు సంబరాలే వద్దంటూ పొయ్యిలను ఆర్పేశారు.

**అన్నదాత ఆక్రోశం**

'మా తాతలు, తండ్రుల నుంచి దిగివస్తున్న భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బీఆర్ఎస్ లీడర్లు గుంజుకున్నరు. అట్లెందుకు అని అడిగితే తహసీల్దార్ తనను పోలీసులతో కొట్టిచ్చిండు..'అని మెదక్ జిల్లా శివ్వంపేట మండలం సికింద్లాపూర్ పిట్టలవాడకు చెందిన మహిళా రైతు సునీత కంటతడి పెట్టుకున్నారు.

'రుణమాఫీ చేస్తమన్నరు.. నాలుగేండ్లయితుంది.. ఎప్పుడు చేస్తరు..'అంటూ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ముండ్రాజుపల్లిలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని ఓ రైతు ప్రశ్నించగా.. 'నీకు రైతుబంధు వస్తుంది..కదా గొడవ చేయకు'అంటూ ఎమ్మెల్యే సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.



'రైతులు ఎవరూ సంతోషంగా లేరు.. రైతులకు రుణ మాఫీ చేయకుండా రైతు బంధు ఇస్తే ఏం లాభం'అంటూ నిలదీయడంతో ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

'సీఎం కేసీఆర్ చెప్పినట్టు రైతులెవరూ సంతోషంగా లేరు.. వడగండ్ల వానతో పంటలు నష్టపోయి పుట్టెడు దు:ఖంలో ఉన్నరు..' అని సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో రైతు మేడికుంట శ్రీనివాస్ అధికారులను నిలదీశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ ను బయటికి పంపించి వేశారు.

'మాకు అన్యాయం చేసినందుకు సంబరాలా..? ధరణి తెచ్చి ఆగం చేస్తిరి కదా..? 284 సర్వే నంబర్ లోని భూసమస్య పరిష్కారం చేసే వరకు రైతు సంబరాలే వద్దు' అంటూ మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ లో రైతులు నిరసన తెలిపారు. భోజనాలు తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన పొయ్యిలను ఆర్పేసి, కూరగాయలను తీసి పారేశారు.

# రైతు బంధు తీసుకోవడం లేదా.. నీకు సిగ్గుందా

- మొదటి పేజీ తరువాయి

విషయం మర్చిపోయి అక్కడి వచ్చిన వారు ఏదైనా ప్రశ్నిస్తే తట్టుకొనే పరిస్థితిలో లేని బీఆర్ఎస్ నేతలు. .. రైతులను పబ్లిక్ మీటింగ్ లో అవమానకరంగా దూషిస్తున్నారు.

కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో జరిగిన దశాబ్ది వేడుకల్లో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి రైతులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తామని చెప్పి మూడు నెలలైనా ఎందుకివ్వలేదని రైతులు ఆయనను ప్రశ్నించారు. దీంతో చిర్రుబుర్రు లాడుతూ పది రోజుల్లో వస్తుందిలే అన్నారు.

రుణమాఫీ గురించి అడిగిన రైతు కాంగ్రెస్ కార్యకర్త కావడంతో నీకెన్ని ఎకరాల పొలం ఉందని కౌశిక్ రెడ్డి అడిగిన ప్రశ్నకు తనకు మూడెకరాలు ఉందని చెప్పగా... రైతు బంధు తీసుకోవడం లేదా.. కూర్చో కూర్చో.. నీకు సిగ్గు శరం ఉందా.. పింఛన్ తీసుకోవడం లేదా అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

చూశారా.. మన గులాబీ నేతల వ్యవహారం. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల గురించి అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అన్నదాతలపై కస్సు బుస్సు అనడం అధికార పార్టీ కి రైతుల పట్ల ఎంత గౌరవం ఉందో అద్దం పట్టినట్లు కనపడుతుందని స్థానికులు వాపోతున్నారు.

# ఒడిశా రైలు ప్రమాదం.. 288కి చేరిన మృతుల సంఖ్య



ఒడిశా రైలు దుర్ఘటనలో మృతుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. 2023 జూన్ 03 శనివారం మధ్యాహ్నం 2 గంటల వరకు మృతుల సంఖ్య 288కి పెరిగిందని, 747 మంది గాయపడ్డారని, 56 మంది తీవ్రంగా గాయపడ్డారని భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒడిశా ప్రమాద ఘటనతో 58 రైళ్లు రద్దైనట్లుగా రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతినిధి అమితాబ్ శర్మ తెలిపారు. మురో 81 రైళ్లను దారి మళ్లించామని తెలిపారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం : మోడీ**

ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించిన ఆయన.. క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మోడీ... రైలు ప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందని చెప్పారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించామని, ప్రమాదానికి కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైలు ప్రమాదం చాలా దురదృష్టకరమన్న మోడీ.. ఈ ఘటనలో చాలా రాష్ట్రాల ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని చెప్పారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**రూ. 10 లక్షలు ఆర్థిక సాయం**

ఒడిశా రైలు ప్రమాద బాధితులకు కేంద్రం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షలు ఆర్థిక సాయం, తీవ్రంగా గాయపడ్డవారికి రూ. 2 లక్షలు, స్వల్పంగా గాయాలపాలైనవారికి రూ. 50 వేలు ఆర్థిక సాయం ప్రకటించింది.అటు రైల్వే మంత్రిత్వ శాఖ కూడా ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.మృతుల కుటుంబానికి రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 2 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ. 50 వేలు అందిస్తామని వెల్లడించింది.

## మోదీ రాజీనామా చేయాలి

ఒడిశా ఘోర రైలు ప్రమాదంపై ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం చాలా దురదృష్టకరమని అన్నారు. ప్రమాదంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం కలచివేస్తోందని చెప్పారు. ఈ ప్రమాదానికి ప్రధాని మోదీ బాధ్యత వహించాలని, పీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే శాఖ మంత్రి ఎవరో ఎవరికీ తెలియదని... అన్ని శాఖలను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నాడు కాబట్టి ఈ ఘటనకు కూడా ఆయనే బాధ్యుడని అన్నారు. బాధ్యులైన అధికారులందరినీ విధుల నుంచి తొలగించాలని చెప్పారు. ఇంత ఘోరమైన రైలు ప్రమాదం ప్రపంచంలో గత 40 ఏళ్లలో ఎక్కడా జరగలేదని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## భార్యను కలవలేకపోయిన మనీశ్ సిసోడియా!

- మొదటి పేజీ తరువాయి

శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య సిసోడియాను ఇంటికి తీసుకెళ్లాలని తీహార్ జైలు సూపరింటెండెంట్‌ను న్యాయమూర్తి ఆదేశించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికారులు మనీశ్ సిసోడియాను శనివారం ఉదయం జైలు నుంచి ఆయన ఇంటికి తీసుకెళ్లారు. కానీ అనుకోని సంఘటనతో సిసోడియా తన భార్య సీమాను చూడలేకపోయారు. ఆయన ఇంటికి చేరుకోవడానికన్నా ముందే ఆమె ఆరోగ్యం విషమించింది. దీంతో కుటుంబసభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. సిసోడియా భార్యను ఎల్ఎన్‌జేపీ హాస్పిటల్‌లోని ఎమర్జెన్సీ వార్డులో చేర్చినట్లు ఆప్ వర్గాలు తెలిపాయి. "అనారోగ్యంతో ఉన్న తన భార్యను కలిసేందుకు ఉదయం 9.38 గంటలకు మధుర రోడ్‌లోని ఎబి-17కి జైలు వ్యాన్‌లో సిసోడియా చేరుకున్నారు. గట్టి భద్రత మధ్య ఆయన్ను ఇంటిలోకి తీసుకెళ్లారు. కానీ ఆమె ఆరోగ్యం క్షీణించడంతో ఆయన కలవలేకపోయారు. ఆమెను ఆసుపత్రిలో చేర్చాల్సి వచ్చింది" అని ఆప్ నేతలు తెలిపారు.

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీశ్ సిసోడియాను సీబీఐ అధికారులు ఈ ఏడాది ఫిబ్రవరి 26న అరెస్టు చేశారు. ఇదే కేసులో మార్చి 9న ఈడీ అదుపులోకి తీసుకుంది. దీంతో అప్పటినుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్నారు.

## మేమున్నాం

ఒడిశా రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య క్షణక్షణానికీ పెరుగుతూనే ఉంది. ఇప్పటి వరకు 238 మంది ప్రాణాలు కోల్పోగా సుమారు 900 మందికి పైగా గాయపడ్డారు. ప్రయాణికుల బోగీలు తీవ్రంగా దెబ్బతినడంతో లోపల చిక్కుకున్న వారి పరిస్థితి దారుణంగా మారింది. కాళ్లు, చేతులు తెగిపడిపోయి అర్తనాదాలు చేస్తున్న వారు ఒక పక్క.. తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోయిన వారు మరో పక్క.. బోగీలలో చిక్కుకుని సాయం కోసం అర్థిస్తున్న వారు ఇంకొక పక్క.. ప్రమాద స్థలంలో పరిస్థితి భయానకంగా ఉందని సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బంది చెప్పారు. బోగీలలో చిక్కుకున్న వారిని బయటకు తీస్తూ అంబులెన్స్ లలో దగ్గర్లోని ఆసుపత్రులకు పంపిస్తున్నట్లు సహాయక బృందాలు వెల్లడించాయి. ఇందుకోసం ప్రభుత్వం మొత్తం 200 అంబులెన్స్ లను అందుబాటులో ఉంచింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి వెంటనే చికిత్స అందించేందుకు 45 మొబైల్ హెల్త్ టీమ్ లు ప్రమాద స్థలానికి చేరుకున్నాయి. రైలు ప్రమాదం శుక్రవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో జరగగా.. రాత్రంతా సహాయక చర్యలు కొనసాగించినట్లు అధికారులు తెలిపారు.

ఆసుపత్రులకు చేరుతున్న క్షతగాత్రుల సంఖ్య పెరుగుతోంది. దీంతో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇతర ప్రాంతాల నుంచి డాక్టర్లను కూడా పిలిపించినట్లు అధికారులు తెలిపారు. గాయాల కారణంగా రక్తస్రావం జరగడంతో చాలా మంది బాధితులకు రక్తం అవసరమని వైద్యులు ప్రకటించారు. దీంతో రక్తదానం చేసేందుకు బాలాసోర్ ఆసుపత్రికి జనం పెద్ద సంఖ్యలో వస్తున్నారు. బాధితులను ఆదుకోవడానికి తమ వంతు సాయంగా రక్తదానం చేయడానికి వచ్చినట్లు వారు చెబుతున్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ఇలాంటివి చాలా చూశా.. నోటీసులకు భయపడను

- మొదటి పేజీ తరువాయి

ఉద్యమంలో ఇలాంటివి చాలా చూశానని చెప్పారు. ఈ రోజు వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. తర్వాత ఆలయం బయట మీడియాతో మాట్లాడారు."తెలంగాణ ఆస్తులకు నష్టం జరుగుతున్నప్పుడు.. ప్రజల గొంతుకగా మాట్లాడాను. నోటీసులిస్తేనో, కేసులు పెడితేనో ఎవ్వరూ భయపడరు. రోజుకు రూ.2 కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్ టోల్ గేటు కాంట్రాక్టును రూ.66 లక్షలకు ఎందుకు కట్టబెట్టారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాను. అంతే తప్ప.. నేనెవరినీ వ్యక్తిగతంగా దూషించలేదు" అని అన్నారు."తెలంగాణ ఉద్యమంలో పని చేసిన నాలాంటి వ్యక్తికి కోర్టులు, నోటీసులు కొత్త కాదు. 'ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే' అని ఆనాడే చెప్పిన వాళ్లం. ఐఆర్బీ సంస్థ నన్ను ఇబ్బంది పెట్టలేదు. కోర్టు కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటాం" అని రఘునందన్ తెలిపారు.

## నవంబర్ లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు?!

- మొదటి పేజీ తరువాయి

స్థాయి సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్రంలో ఎన్ని ఈవీఎంలు ఉన్నాయి..? అందులో ఎన్ని పనిచేస్తున్నాయి. ఇంకా ఎన్ని కావాలి..? అనే అంశాలపైనా ఈసీ అధికారులు స్పెషల్ డ్రైవ్‌నిర్వహిస్తున్నారు. ఈసీ చర్యలు వేగవంతం చేసిన నేపథ్యంలో ఎన్నికలకు ఎక్కువ సమయం తీసుకోకపోవచ్చనే వాదన బలంగా వినిపిస్తున్నది ఈ ఏడాది నవంబర్ లోనే జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## పదేండ్లలో కేసీఆర్ సాధించింది అప్పులు, ఆత్మహత్యలు, కమీషన్లు

- మొదటి పేజీ తరువాయి

రూ.3.17 లక్షలకు పెరిగితే .. ఒక్కొక్కరి మీద రూ.1.50లక్షల అప్పు ఎందుకు ఉన్నట్లని షర్మిల ప్రశ్నించారు. 2014లో రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రం.. 2023 నాటికి 5 లక్షల కోట్ల అప్పులకు ఎందుకు చేరుకున్నట్లని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను సొంత ప్రాజెక్టులుగా చెప్పుకోడానికి కేసీఆర్ కు సిగ్గుండాన్నారు. డిజైన్ మార్చి లక్ష కోట్లకు పెంచి లక్ష ఎకరాలకు నీళ్ళు ఇవ్వలేని కాళేశ్వరం కట్టి మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దని విమర్శించారు. 10 ఏళ్లుగా కేసీఆర్ చేసింది లేదన్న షర్మిల... ఎన్నికల్లో ఓట్ల కోసం పోడు పట్టాలంటూ డ్రామాలాడుతున్నాడని ఆరోపించారు. గృహలక్ష్మి, లక్ష రుణం, గొర్రెలు, బర్రెలు, పనిముట్లు అంటూ కొత్త నాటకాలకు కేసీఆర్ తెరలేపాడని షర్మిల చెప్పారు. సంపద పెంచడం, ప్రజలకు పంచడం కాదు.. సంపద వెతకడం అమ్మడమే కేసీఆర్ సిద్ధాంతమని వెల్లడించారు. ఉద్యమ తెలంగాణ .. ఉజ్వల తెలంగాణ కాలేదన్న షర్మిల.. ఉద్యమ తెలంగాణ మళ్ళీ ఉద్యమాల తెలంగాణగానే మారిందన్నారు. కేసీఆర్ పాలన అంతమైతేనే సంక్షేమ, స్వయం సమృద్ధి తెలంగాణ సాధ్యం కాదని షర్మిల తెలిపారు.

# ఉత్సాహభరితంగా 'దశాబ్ది' వేడుకలు






- రైతు దినోత్సవ సంబురాలతో పులకించిన పల్లెలు
- స్వచ్ఛందంగా తరలివచ్చిన అన్నదాతలు
- వన్నెల్(బీ) వేడుకలో పాల్గొన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- రైతును రాజు చేయడమే కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయమని వెల్లడి
- పండుగ వాతావరణంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీలు
- రైతన్నలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి వేముల

రైతు దినోత్సవ సంబరాలతో పల్లెలు పులకించిపోయాయి. సేద్యమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో అన్నదాతలు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలో భాగస్వాములయ్యారు. ఎవరికివారు, ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా తరలివచ్చి, అందంగా అలంకరించిన ఎడ్లబండ్లు, ట్రాక్టర్లపై రైతు వేదికల వరకు ర్యాలీగా చేరుకున్నారు. విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, రంగవల్లులతో అందంగా ముస్తాబు చేసిన రైతు వేదికలు దశాబ్ది ఉత్సవ శోభతో ఉట్టిపడ్డాయి.
బాల్కొండ నియోజకవర్గంలోని వన్నెల్ (బి) గ్రామంలో శనివారం శనివారం జరిగిన రైతు దినోత్సవ వేడుకలో రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. రైతులతో కలిసి ఎడ్లబండిపై రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, సాగు రంగానికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, అమలు చేస్తున్నసంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేశారు. సమైక్య రాష్ట్రంలో ఎదురైన వివక్ష, అడుగడుగునా ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రస్తావించారు. ఉద్యమ నేతగా 2001లో కేసీఆర్ నాయకత్వంలో మలిదశ పోరాటంతో సాధించుకున్నప్రత్యేక తెలంగాణ స్వరాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్లలో వ్యవసాయం, తదితర రంగాల్లో సాధించిన ప్రగతి గురించి రైతులకు తెలియజేశారు. రైతు బంధు, రైతు బీమా ద్వారా లబ్ధి పొందిన రైతులచే వారి అనుభవాలను వివరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో కనీసం తెలంగాణ అనే పదం కూడా పలికేందుకు సాహసించని పరిస్థితి నెలకొని ఉండేదన్నారు. చెరువులలో నీళ్లు లేక, కరెంటు కష్టాలతో తెలంగాణ రైతు నోట్లో మట్టి కొట్టారని తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. తరచూ బోరు మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం వంటి సమస్యలతో ఎల్లవేళలా రైతులు ఇక్కట్లను ఎదుర్కోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు.
అనంతరం మంత్రి రైతులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, నియోజకవర్గ నోడల్ అధికారి సింహాచలం, రైతు ప్రతినిధులు కోటపాటి నర్సింహం నాయుడు, డాక్టర్ మధుశేఖర్, రైతు బంధు ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వన్నెల్(బి) క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పిట్లం రైతు వేదికలో తెలంగాణ ఉద్యమ కారునికి సన్మానం..



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ఉద్యమ కారుడు మంగలి రాములు తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం పోరాడి జైల్ వెళ్లారు సేవకు గుర్తుగా అతనికి పిట్లం రైతు వేదికలో శాలువాతో ఘనంగా సన్మానించారు సందర్భంగా వారికి మీరు చేసిన సేవ మరువలేనిదని ధన్యవాదములు తెలియజేశారు .కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శపథం రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్,. ఏవో కిషన్ ,బిఆర్ఎస్ నాయకులు జొన్న శ్రీనివాస్ రెడ్డి, బాబా గౌడ్ ,వెంకట్, గోవిందు, గోపాల్ ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట పట్టణం, గ్రాండ్ వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు గణపవరం గ్రామానికి చెందిన పెంట్యాల పారిజాతం మనుమరాలి నూతన వస్త్ర ఫంక్షన్ కు విచ్చేసి ఆ చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు విచ్చేసి ఆ చిన్నారిని ఆశీర్వదించటం జరిగింది.

## ఘనంగా తెలంగాణ రైతు దినోత్సవ సంబరాలు..



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని వివిధ గ్రామాలు పిట్లం మద్దెల చెరువు అన్నారం చిన్న కొడప్గల్ తిమ్మానగర్ రైతు వేదికలో జాతీయ గీతం ఆలకించి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరియు మద్దెల చేరు రైతు వేదికలో అంగరంగ వైభవంగా రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దెలచెరువు గ్రామ సర్పంచ్ పండిత్ రావు, బండపల్లి సర్పంచ్ భాగ్యమ్మ, మాజీ ఎంపీపీ రజినీకాంత్ రెడ్డి, సీఈఓ సంతోష్ రెడ్డి, గౌరారం సర్పంచ్ అనసూయ శంకర్, రాంపూర్ గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, కుర్తి సర్పంచ్ మైపాల్ రెడ్డి, గౌరారం తాండ సర్పంచ్ రవి, కోమటి చెరువు తాండ సర్పంచ్ దేవరావు మరియు ఎంపీటీసీలు, ఆయా గ్రామాల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు, మరియు రైతులు తదితరులు, పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడికి ఘనంగా సన్మానం..



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మంగలి రాములు ఆనాడు తెలంగాణ కొరకు పోరాడి జైలుకు వెళ్లాడు అతడు తనవంతుగా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు చేసిన పోరాటం ఈరోజు తెలంగాణ రావడం చాలా సంతోషం నేటికీ పది సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అతనికి ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్ల రాజు, రామ్ రెడ్డి, బొంతపల్లి కృష్ణా మూర్తి, సాయిలు, (బన్నీ) అజ్మల్, ఫిరాజా, మమ్మద్ షాజీత్, లాల శైలాని, మంగలి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక చేయూత



చిలకలూరిపేట గ్రామీణ మండలం వేలూరు గ్రామానికి చెందిన పులకటి ఏసోబుకు ప్రత్తిపాటి ఫౌండేషన్ అండగా నిలిచింది. ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని తెదేపా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్, నెల్లూరి సదాశివరావు, వేలూరు గ్రామ పార్టీ అధ్యక్షులు కట్టా వేణు, గ్రామ నాయకులు చెల్లి ప్రభుదాసు అందించారు. ఆపదలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్తిపాటి ఫౌండేషన్, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహకారం అందిస్తుందని తెదేపా నాయకులు తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతి.

**ధర్మసాగర్ :**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాంపూర్ గ్రామం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల ప్రకారం గ్రామస్తులు ఉదయం వాకింగ్ వెళ్లారు ఈ క్రమంలో జాతీయ రహదారిపై ఓ గుర్తు తెలియని వృద్ధుడు రోడ్డుపై మృతి చెంది ఉండడం వలన ధర్మ సాగర్ పోలీసులకు సమాచారం అందించారు సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

## హరీష్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు...



**అబ్దుల్లాపూర్మెట్ :** జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్లాపూర్మెట్ మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లోల పాండు.

## పేదల పొట్టకొట్టడమే వైసీపీ సంస్కృతి: టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్.




చిలకలూరిపేట పట్టణంలో నిరుపేదల కడుపు నింపే ఉద్దేశంతో, ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ అన్నా క్యాంటీన్ ద్వారా 6వ రోజు, భోజనానికి అయ్యే ఖర్చును, యడ్లపాడు మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వర రావు విరాళంగా ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక గడియార స్థంభం సెంటర్ నందు 400 మందికి అన్నదానం చేయటం జరిగింది.
ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడుతూ
జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నా క్యాంటీన్లను నిర్ధాక్షిణ్యంగా రద్దు చేశారని సమద్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు మొబైల్ అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపి టీడీపీ సంస్కృతిని రుజువు చేస్తే, పేదల పొట్టకొట్టడమే వైసీపీ సంస్కృతి అని జగన్ రుజువు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## రైతు దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య.



**ధర్మసాగర్:** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరై ర్యాలీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దశలవారీగా నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం... ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం..

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి...

**ఎల్బీనగర్ .:** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారుగా 1 కోటి 38 లక్షల రూపాయల వ్యయంతో గతంలో పలు అభివృద్ధి పనులు మంజూరు చేయడము జరిగింది.మంజూరు అయిన పనుల్లో భాగంగా నేడు శంకుస్థాపన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరయ్యారు.దానిలో భాగంగా హయత్ నగర్లోని వీరభద్ర నగర్ ఫేజ్-%××% వద్ద తిరుమల దాబా నుండి విజయ్ దుర్గా వైన్స్ వరకు సీసీ రోడ్డు శంకుస్థాపన సుమారు వ్యయం 24.00 లక్షలు,హయత్ నగర్ ఓల్డ్ విలేజ్ నందు బస్తీ దవఖాన ప్రారంభోత్సవము,హనుమాన్ దేవాలయం నుండి సిద్ధార్థ కాలనీ మెయిన్ రోడ్డు వరకు సిసి రోడ్డు, వార్డులోని అన్మగల్ వద్ద సబ్ లైన్స్ శంకుస్థాపన సుమారు వ్యయం 12.50 లక్షలు,ఆనంద్ నగర్ నందు ప్లాట్ నెం 30 నుండి ప్లాట్.నెం.19 వరకు, హెచ్.నెం.4-7-646/25 నుండి హెచ్.నెం.4-3-187/47 వరకు సిసి రోడ్డు శంకుస్థాపన సుమారు వ్యయం18.00 లక్షలు,షిరిడీనగర్ ఓం సత్యసాయి స్టీల్ షాప్ నుంచి దుర్గా భవాని బార్ వరకు, అవినాష్ స్టీల్ ట్రేడర్స్ నుండి రోడ్డు నెం 6 వరకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన సుమారు వ్యయం 39.60 లక్షలు,హుడా సాయినగర్ నందు యూ.జీ.డీ. పనులకు శంకుస్థాపన అంచనా వ్యయం 21లక్షల రూపాయలు, ఆటో సాయినగర్ నందు యూ.జీ.డి పనులకు శంకుస్థాపన అంచనా వ్యయం 8.50 లక్షలు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా నిలబెట్టడమే తన లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ బారాస అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్,బోడ భిక్షపతి,భాస్కర్ సాగర్,లక్ష్మారెడ్డి,రాజశేఖర్,గుజ్జ జగన్,శ్రావణ్,రాకేశ్,
అంజలి గౌడ్,శ్రీకాంత్, రాధిక,యాదమ్మ,సరళ డివిజన్ పరిధిలోని నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



